క్లుప్తంగా

విద్యార్థి నితిన్ చక్రవర్తికి ఉత్తమ బహుమతి



చక్రవర్తిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

దెందులూరు: స్వర్ణాంధ్ర- 2047 వ్యాసరచన పోటీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గోప న్నపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థి నితిన్ చక్ర వర్తికి జిల్లాస్థాయి బహుమతిని శుక్రవారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ అంద జేశారు. పాఠశాలలో విద్యార్థి నితిన్ చక్రవర్తిని ఇన్‌చార్జ్ హెచ్‌ఎం సత్యనారాయణ, తెలుగు ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, చైర్మన్ అనిత, ఏనుగు శ్రీనివాసరావు, గణేష్, హేమ సాగర్, పండు, ఉపాధ్యాయులు అరుణ, సుభాషిణి, జాస్మిన్ అభినందించారు.

అచ్చమ్మ తల్లి ఆలయానికి రూ.1,01,116 విరాళం



విరాళం అందిస్తున్న దృశ్యం

దెందులూరు: ప్రసిద్ధిగాంచిన గాలాయిగూడెం అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కోసం పూజారి రామారావు, కుమారుడు సత్య నారాయణ, భార్య సీత మహాలక్ష్మి రూ.1,01,116 నగదును శుక్రవారం విరాళం గా ఆలయ కమిటీ అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు దాతలను అభినందించారు.

నేరాలపై నిఘా ఉంచాం

దెందులూరు: సంక్రాంతి కోడిపందేల నిర్వ హించే వారిపై ఇప్పటికే బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నామని దెందులూరు ఎస్సై ఆర్.శివాజీ తెలిపారు. శుక్రవారం దెందు లూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్సై మాట్లాడుతూ కోడిపందేలకు కత్తులు కట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, రాత్రి వేళలో అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తులను పోలీసులు తనిఖీలు చేస్తారని అన్నారు. ఆయా గ్రామాల్లో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. మితిమీరిన వేగంతో డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

పోషణ వాటికలు అభివృద్ధి చేయాలి

పెదపాడు: అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ వాటికలు అభివృద్ధి చేయాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి పి.శారద తెలిపారు. పెద పాడు మండలంలోని కొత్తూరులో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భం గా అంగన్‌వాడీల్లో అందుతున్న సేవలను పరి శీలించారు. పూర్వ ప్రాథమిక విద్య, కార్య క్రమాల అమలు తీరును అంగన్‌వాడీ కార్యక ర్తను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్శనలో పెదపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టు అదనపు సీడీపీఓ రాజశేఖర్, జిల్లా కార్యాలయ ఈఓ మల్లిక, అం గన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రిష్‌కా యాప్ డౌన్‌లోడ్ చేసుకోండి

పెదపాడు: రైతులు క్రిష్‌కా యాప్‌ను తమ చర వాణీల్లో డౌన్‌లోడ్ చేసుకోవాలని మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ క్షేత్ర పరిశీలకులు గోసం దీపక్ రాజ్‌పుట్, ప్రియా కుమారి, రవీంద్రకుమార్ ఎస్.తారక్ కృష్ణ కిశోర్ తెలిపారు. పెదపాడు మండలంలోని వసంతవాడలో రైతులకు పలు అంశాలపై అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు క్రిష్‌కా యాప్‌ను ఇన్‌స్టాల్ చేసారు. జిల్లా వ్యవసాయాధికారి షేక్ హబీబ్ బాషా, ఏడీఏ వై సుబ్బారావుతో కలిసి సమావేశం నిర్వహిం చారు. మండల వ్యవసాయ అధికారి వీ ప్రదీ ప్‌కుమార్, టెక్నికల్ ఏఓ ఉషా కుమారి, రైతులు పోలుపర్తి కన్నారావు, ఎం వీ కుటుం బ శాస్త్రి, మారుతీ ప్రసాద్ అంకరాజు, పంతల సురేష్ కిలారి సాంబశివరావు వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

ఏలూరు (టూటౌన్): ఏలూరు నగరంలో ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరా డాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజఫర్ అహ్మద్ పిలుపునిచ్చారు. ఏలూరు సీఐటీయూ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహిం చిన ఆటో డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నేరస్తులను, నేరాలను అదుపు చేయడానికి వినియోగించాల్సిన సీసీ కెమెరాలను ఏలూరు నగరంలో ఆటోలపై చలానాలు విధించడానికి ఉపయోగించడం సహేతుకమైన చర్య కాదని విమర్శించారు. కార్మికులందరికీ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ప్రతి ఆటో డ్రైవర్‌కు ప్రభుత్వ బ్యాంకుల ద్వారా సబ్సిడీతో రుణాలు అందించాలని కోరారు. సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ లింగరాజు, డీఎన్ వీడీ ప్రసాద్ మాట్లాడారు. ఏలూరు టౌన్ అం డ్ రూరల్ నూతన కమిటీలను ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా ఎ.రాజు, బి.చంద్రశే ఖర్ కోశాధికారిగా ఎం వీరరాఘవులు, వైస్ ప్రెసిడెంట్‌గా పాపి నాయుడు ఎన్నికయ్యారు.

పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలి

- మాజీ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- కదంతొక్కిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు
- ప్రభుత్వం దిగివచ్చే వరకూ ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరిక
- నారాయణపురం, దెందులూరులో విద్యుత్ సబ్‌స్టేషన్ల వరకూ నిరసన ర్యాలీ



నారాయపురంలో ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వాసుబాబు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు

ఉంగుటూరు: విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ శుక్రవారం వైఎస్సార్‌సీపీ పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఆధ్వర్యం నియో జకవర్గంలో చేపట్టిన ఆందోళన కార్యక్రమం విజ యవంతమైంది. మాజీ ఎమ్మెల్యే పుప్పాల వాసు బాబు పిలుపు మేరకు నారాయణపురం సెంట రుకు శుక్రవారం ఉదయం 10 గంటలకే చేరు కున్న పార్టీ శ్రేణులు జాతీయరహదారిపై కదం తొక్కారు. అక్కడి నుంచి నారాయణపురం సెం టరు నుంచి గణపవరం రోడ్డు మీదుగా ప్లకా ర్డులు పట్టుకుని ర్యాలీగా వెళ్లి సబ్‌స్టేషన్ వద్దకు చేరుకుని కొంత సమయం ప్రభుత్వ వైఖరికి నిరసనగా ధర్నా చేశారు. ఈ సందర్భంగా వాసు బాబు మాట్లాడుతూ ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి అడ్డగోలుగా వ్యవహరిస్తున్న సీఎం చంద్ర బాబు తీరును ఎండగట్టారు. విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని డిమాండు చేశారు. ఎస్సీ, ఎస్టీలకు ఇస్తానన్న ఉచిత విద్యుత్ హామీని వెం టనే అమలు చేయాలని డిమాండు చేశారు. నాలుగు మండలాల నాయకులు కార్యకర్తలు, ప్రజలు సంఘీభావం తెలిపారు. ఉంగుటూరు మండల వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మరడ మంగరావు, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, సొసైటీ మాజీ అధ్యక్షుడు పాపారావు బాబ్జి, పంచాయతీ



వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాలవేసి ర్యాలీ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే వాసుబాబు

రాజ్ జిల్లా పార్టీ విభాగం అధ్యక్షుడు పుప్పాల గోపి, పార్టీ వీవర్స్ విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతంశెట్టి సత్యనారాయణ, ఎంపీటీసీ ఛాంబర్ అధ్యక్షుడు బండారు నాగరాజు, సర్పంచులు ఛాంబర్ మండల అధ్యక్షుడు పుత్సకాయల విష్ణుమూర్తి, డాక్టర్ బాలకృష్ణ, గణపవరం మం డల పరిషత్ అధ్యక్షుడు అర్ధవరం రాము, నిడ మర్రు ఎంపీపీ ధనుకొండ ఆదివల్లి, భీమడోలు ఎంపీపీ ఆధామ్, నిడమర్రు మండల పార్టీ కన్వీ నర్ సంకు సత్యకుమార్, నిడమర్రు మండల పార్టీ నాయకుడు పాతూరి శ్రీనివాసరాజు, నిడ మర్రు జెడ్పీటీసీ కోడే కాశీ, భీమడోలు మండల పార్టీ అధ్యక్షుడు రాయిపాటి సత్యశ్రీనివాసు, జెడ్పీటీసీ గంగాభవాని, సూర్య బలిజ కార్పొ రేషన్ మాజీ డైరెక్టరు రాజు,భీమడోలు మండల నాయకులు ముళ్లగిరి జాన్సన్, రాకుర్తి నాగేశ్వర రావు, కందుపాటి శ్రీనివాస్, అడపాటి శ్రీనివాస్, మందా జయలక్ష్మి,సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కారకర్తలు పాల్గొన్నారు. తొలుత సెంటర్లో ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి వాసు బాబు పూల మాల వేసి నివాళుల ర్పించారు.

పేద ప్రజలను అణగదొక్కడమే చంద్రబాబు అజెండా



విద్యుత్ ఏడీ రామకృష్ణకు వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే వాసుబాబు

- మేనిఫెస్టో హామీలను విస్మరించిన కూటమి ప్రభుత్వం
- మాజీ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

ఉంగుటూరు: ప్రజలపై భారం మోపడమేనా సం పద సృష్టించడమంటే అని ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు సీఎం చంద్రబాబు పాలనా తీరును విమర్శించారు. పెంచిన విద్యుత్ చార్జీలు రూ.15,485 కోట్లు వెంటనే తగ్గించాలని వాసు బాబు డిమాండు చేశారు. శుక్రవారం పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ఉం గుటూరులో నిరసన తెలిపి, విద్యుత్‌శాఖ అధికారు లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ పేద ప్రజలను అణ గదొక్కడమే అజెండాగా చంద్రబాబు పాలన కొన సాగుతోందని అన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడంతో పేద ప్రజలు అల్లాడి పోతున్నారన్నారు. పంటల బీమా ప్రీమియం భారం రైతుపై మోపడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్లను తొలగించే యోచనలో ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. ఇప్పటికే 5 లక్షల పెన్షన్లు తీసేసారని అన్నారు. విద్యావ్యవ స్థను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. విద్యాకానుక, విద్యా దీవెన ఊసేలేకపోవడంతో మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల వరకు ఇస్తానన్న ఉచిత విద్యుత్ హామీ ఏమయ్యింది అని వాసు బాబు ప్రశ్నించారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి సీఎం చంద్రబాబు పాలన సాగిస్తు న్నారని విమర్శించారు. ప్రజల గుండెల్లో జగన్‌కు సుస్థిర స్థానం ఉందన్న విషయం మరిచిపోవద్దని వాసుబాబు అన్నారు.

మన్మోహన్‌సింగ్‌కు ఘన నివాళి

పార్టీశ్రేణులతో కలిసి నారాయణపురం సెంటర్లో నిరసన కార్యక్రమానికి ముందుగా వాసుబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు మాజీ ప్రధాని మన్మో మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. రెండు నిమిషాలు మౌనం వహించారు.

విద్యుత్ చార్జీలపై వైఎస్సార్‌సీపీ పోరుబాట

దెందులూరు: ఎన్నికల ప్రచారాల్లో కరెంట్ బిల్లు పెంచను, పేదలపై భారం పడనివ్వనంటూ ఎన్ని కల సమయంలో అన్ని సభల్లో హామీలిచ్చిన చం ద్రబాబు నేడు విద్యుత్ బిల్లులు పెంచి దగా చేశారని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పెనుమాల విజ య్‌బాబు, వడ్డీల కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ ముంగర సంజీవ్‌కుమార్, దెందులూరు మండలం వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్ర అన్నారు. శుక్ర వారం వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి సూచ నలతో దెందులూరు నియోజకవర్గం పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు పాల్గొన్నారు. ప్రభుత్వం పెంచిన విద్యుత్ బిల్లులను వ్యతిరేకిస్తూ నిరసనగా ఏలూరులో మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి క్యాంపు కార్యాలయం నుంచి విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివి జనల్ ఇంజనీర్ కార్యాలయం వరకు నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. పెంచిన విద్యుత్ బిల్లులను తగ్గించాలి, కూటమి ప్రభుత్వం పేదలను దగా చేశారు. ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ రాయితీని అమలు చేయాలని నినాదాలు చేశారు. అనంతరం ఏడీఈకి వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కామిరెడ్డి నాని, పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తేరా ఆనంద్, జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజ యబాబు, ముంగర సంజీవ్‌కుమార్, మండల వైస్ ఎంపీపీ వేమూరు జితేంద్ర, పెదవేగి మం



దెందులూరు: విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

డలం పార్టీ అధ్యక్షుడు జానంపేట బాబు, సర్పం చులు కొరపటి ప్రభుదేవా, ససిపల్లి రామకృష్ణ (విష్ణు) వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం సమావేశంలో తేరా ఆనంద్, కామిరెడ్డి నాని, ముంగర సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారాల్లో అలవికాని మోసపూరిత హామీలిచ్చి అడ్డదారిన ప్రభుత్వం ఏర్పాటు చేసిన కూటమి నాయకులు మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీ లను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నిం చారు. పేదలపై మోపిన విద్యుత్ బిల్లుల భారాన్ని వెంటనే కూటమి ప్రభుత్వం తగ్గించాలని డిమాం డ్ చేశారు. ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ రాయితీని కూటమి ప్రభుత్వం తక్షణమే పునరుద్ధరించాలని కోరారు. పార్టీ పోరుబాట ధర్నాలో మాజీ ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, జిల్లా కార్యదర్శులు కట్టా ఏసు బాబు, కొంగర రత్నకుమార్, అజయ్‌బాబు, సాని గూడెం పార్టీ అధ్యక్షుడు ఫ్రాన్సిస్, మేడిపోయిన కృష్ణారావు, పులవర్తి సంతోష్, గంటా పండు, శేషు, నాగేశ్వరరావు, కొండపల్లి శ్రీధర్, మల్లిక్, ఏడుకొండలు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు ఉన్నారు.

భీమడోలు నుంచి తరలివెళ్లిన పార్టీ శ్రేణులు



నారాయణపురంలో ప్లకార్డులతో నినదిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు

భీమడోలు: కూటమి ప్రభుత్వం విద్యాత్ చార్జీల బాదుడుపై వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఆధ్వర్యంలో శుక్రవారం ఉంగుటూరు మండలం నారాయణపురం వద్ద తలపెట్టిన పోరుబాట కార్యక్రమానికి భీమడోలు మండలం నుంచి పార్టీ శ్రేణులు, ప్రజాప్రతిని ధులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. భీమడోలు, పూళ్ల, పోలసానిపల్లి, ఎంఎంపురంలతో పాటు కొల్లేరు గ్రామాల నుంచి నారాయణపురం వెళ్లి ర్యాలీలో పాల్గొన్నారు. పేదలు, సామాన్య ప్రజ లపై ఛార్జీల పేరుతో పెనుభారం మోపిన కూటమి సర్కార్ వెంటనే చార్జీలను తగ్గించాలని కోరుతూ వారంతా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. భీమడోలు ఎంపీపీ కను మాల రామయ్య, మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముళ్లగిరి జాన్సన్, జిల్లా పార్టీ కార్యనిర్వాహక సభ్యుడు తుమ్మగుంట రంగ, జిల్లా చైతన్య యువజన సంఘం అధ్యక్షుడు పాము మాన్‌సిం గ్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వ రరావు, ఎంపీటీసీలు గంటా శ్రీనివాసరావు, ఆళ్ల గోపి, గొండు కృష్ణ చైతన్య, ఇంజేటి జూనియర్, జిల్లా ఎస్సీ సెల్ సంయుక్త కార్యదర్శి అంబటి నాగేంద్ర ప్రసాద్, జిల్లా యువజన నాయకులు కందులపాటి ఐబాబు, మాజీ ఎంపీటీసీ పచ్చా బాబి, నాయకులు బొల్లారపు పవన్, నూకల రాజు, రేవాడ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్థిక సంస్కరణల ఆద్యుడు మన్మోహన్‌సింగ్



గణపవరంలో మన్మోహన్‌సింగ్‌కు నివాళులర్పిస్తున్న నేతలు



భీమడోలు మానస స్కూల్లో మన్మోహన్ సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

గణపవరం: దేశంలో ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మరణం దేశానికి తీరనిలోటని పలువురు అన్నారు. శుక్రవారం గణపవరం పంచాయతీ కార్యాలయం వద్ద మన్మోహన్‌సింగ్ మరణం పట్ల పలువురు తీవ్ర సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా మన్మోహన్ చిత్రపటానికి అఖిల భారత హ్యాండ్ లూమ్స్ డైరక్టర్ నంద్యాల రామలింగరాజు, గణప వరం సర్పంచ్ మూర అలంకారం పూలమాలలు వేసి నివాళులర్పించారు.

డాక్టర్ మన్మోహన్‌సింగ్‌కు ఘన నివాళి

ఉంగుటూరు: నారాయణపురం ఎస్‌ఏఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ టీకే విశ్వే శ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ప్రధాని మన్‌మోహన్‌సింగ్ చిత్రపటానికి అధ్యాపకులు, విద్యార్థులు పూలమాల వేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లా డుతూ సామాన్య కుటుంబంలో జన్మించి తన స్వీయ ప్రతిభతో ఉన్నత స్థాయికి ఎదిగిన ఆర్థిక మేధావి డాక్టర్ మన్‌మోహన్‌సింగ్ అని కొనియా డారు. ఈకార్యక్రమంలో డాక్టర కొండ రవి, వైస్ ప్రిన్సిపాల్ రెడ్డియ్య పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు మన్మోహన్‌సింగ్

భీమడోలు: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆదర్శ నీయుడని మానస ఇంగ్లీషు మీడియం ప్రిన్సిపల్ యలమర్తి రవీంద్రకుమార్ అన్నారు. భీమడోలు ఇంగ్లీషు మీడియం పాఠశాలలో శుక్రవారం ఆర్థిక సంస్కరణల సారధి మన్మోహన్‌సింగ్ మృతి పట్ల పాఠశాలలోని విద్యార్థులు, సోషల్ ఉపాధ్యాయుడు రమణ, విద్యార్థులు సంతాపాన్ని వ్యక్తం చేసారు.

రీసర్వే పైలెట్ ప్రాజెక్ట్‌కు కవ్వగుంట ఎంపిక



బొమ్మిడిలో రెవెన్యూ సదస్సులో పాల్గొన్న తహసీల్దారు ప్రసాదు



కవ్వగుంటలో రెవెన్యూ రీ సర్వే ర్యాలీ నిర్వహిస్తున్న రెవెన్యూ సిబ్బంది

పెదవేగి : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ రీసర్వేలో భాగంగా ఏలూరు జిల్లా పెదవేగి మండలం కవ్వగుంట పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైందని పెదవేగి తహసీల్దార్ ఎస్‌డీ భ్రమరాంబిక అన్నారు. శుక్ర వారం కవ్వగుంటలో గ్రామ సభ, ర్యాలీ నిర్వహిం చారు. ఈ రీసర్వేలో భాగంగా గ్రామంలోని ప్రతి భూమిని ఎలాంటి పొరపాట్లు లేకుండా సక్రమంగా సర్వే చేసి రైతులందరికీ ఎల్పీ నంబర్లు ఇస్తామని తహసీల్దార్ చెప్పారు. రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ వెజ్జు రామారావు, మండల సర్వేయర్ పీవీవీఎస్ ఎస్ మూర్తి, పంచాయతీ కార్యదర్శి బి హేమంతకు మార్, వీఆర్వో సీహెచ్ ప్రసాదరావు, వీలేజ్ సర్వే యర్ ఏ రాజశేఖర్, నాయకులు సుగసా ని గం గాధర్‌రావు, కొట్టు నరేష్ పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుల్లో భూసమస్యలు పరిష్కారం

ఉంగుటూరు: బొమ్మిడిలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆరు ఆరఖాస్తులు అందాయని తహసీల్దార్ పూర్ణచంద్ర ప్రసాదు అన్నారు. తహసీ ల్దార్ మాట్లాడుతూ భూ సంబంధిత సమస్యల పరిష్కారినికి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వ హిస్తున్నట్టు తెలిపారు. ఈ సదస్సులో వీఆర్వో ప్రసాదు తదితరులు పాల్గొన్నారు. శనివారం కాగు పాడులో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తామని తహ సీల్దార్ ప్రసాదు వెల్లడించారు.

నేడు సామాజిక తనిఖీపై గ్రామసభ

దెందులూరు: దెందులూరు మండల పరిషత్ కార్యా లయ ఆవరణలో శనివారం మండల స్థాయి జాతీయ ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ నిర్వ హించనున్నట్టు దెందులూరు ఎంపీడీఓ కే శ్రీదేవి, ఉపాధి హామీ పథకం ఏపీఓ దశరథ రామ్ జీ తెలి పారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో దెం దులూరు మండలంలో అన్ని గ్రామాల్లో నిర్వహిం చిన జాతీయ ఉపాధి హామీ పథకం పంచాయతీ రాజ్, హార్టీకల్చర్, సెరికల్చర్ విభాగాల్లో జరిగిన పనులకు సంబంధించి సోషల్ ఆడిట్ జరుగుతుం దన్నారు. నిర్వహణకు ఒక స్టేట్ రిసోర్స్ పర్సన్ ఏడుగురు డిస్టిక్ రిసోర్స్ పర్సన్‌లు, విలేజ్ రిసోర్స్ పర్సన్‌లు ఇప్పటికే గ్రామాల్లో గ్రామ సభలు నిర్వ హించారు. మండల స్థాయి సోషల్ ఆడిట్ పర్యవే క్షణకు విజిలెన్స్ జిల్లా అధికారి, డీఆర్‌డీఏ అధికారి విచ్చేస్తారని మండలంలో ప్రజాప్రతినిధులు ప్రజలు లబ్ధిదారులు టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, బీఎఫ్‌టీలు, సోషల్ ఆడిట్ హాజరుకా వాలని వారు కోరారు.

నేడు ఎంపీ గొల్ల బాబూరావు ఏలూరు రాక

దెందులూరు: కొవ్వలి గ్రామస్తులు వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యుడు శనివారం గొల్ల బాబూరావు ఏలూరు విచ్చేస్తారని ఫారెస్ట్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పల్లెం ప్రసాద్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్య దర్శి గొల్ల వీరస్వామి తెలిపారు. ఉదయం 10 గం టలకు ఏలూరు లేడీస్ క్లబ్‌లో నిర్వహించే ఆత్మీయ సమావేశానికి రాజ్యసభ సభ్యులు బాబూరావు హాజరవుతారని తెలిపారు. ఈ ఆత్మీయ సమావేశా నికి దళితులంతా హాజరుకావాలని ప్రసాద్, వీరా స్వామి కోరారు.

హాజరు శాతం ఆధారంగా జీతాల చెల్లింపు

ఉంగుటూరు: హాజరు శాతం ఆధారంగా ఇక నుంచి జీతాలు చెల్లిస్తామని ఎంపీడీవో రాజమనోజ్ అన్నారు. శుక్రవారం ఎంపీడీవో ఆఫీసులు వివిధ శాఖల ఉద్యోగులతో పలు సమీక్ష సమావేశాలు నిర్వహించారు. సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని ఆదేశిం చారు. హాజరు శాతం ఆధారంగా జీతాలు చెల్లి స్తామని అన్నారు. అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఈవోపీఆర్డీ చంద్రశేఖర్, సూపరింటెండెంట్ ఆంజనేయులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై పునరాలోచించాలని వినతి

భీమడోలు: ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమ ని, వర్గీకరణ నిర్ణయాన్ని పునరాలోచించు కోవా లని కోరుతూ అంబేడ్కర్ యువజన సంఘం, దళిత ప్రొటెక్షన్ ఫోరం, మాల సేనా సంఘాల ప్రతినిధులు ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు వినతిపత్రాన్ని అందించారు. ఏలూరు కలెక్టరేట్‌లో శుక్రవారం ఎస్సీ వర్గీకరణపై వినతులు, అభ్యంతరాలను కమిషన్ చైర్మన్ స్వీకరించారు. భీమడోలుకు చెం దిన మాల సేన సంఘం ప్రతినిధులు, చైతన్య యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పాము మాన్‌సింగ్, అంబటి నాగేంద్రప్రసాద్ తమ అభ్యంతరాలపై వినతిపత్రాన్ని అందించారు.

జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు

గణపవరం: ఎస్సీ వర్గీకరణ కన్నా ముందు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని గణప వరం మండల కేవీపీఎస్ అధ్యక్షుడు చిన్నం నాగే శ్వరరావు కోరారు. శుక్రవారం ఎస్సీ వర్గీకరణ ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు వినతి పత్రం అందజేశారు.



వినతిపత్రం అందిస్తున్న మాలసేన సంఘం నాయకులు పాము మాన్‌సింగ్, నాగేంద్రప్రసాద్

మహిళా మత్స్యకార సంఘాల ఎన్నిక ప్రశాంతం

భీమడోలు: ఆగడాలలంక, చెట్టున్నపాడు మహిళా మత్స్యకార సంఘాల ఎన్నికలు శుక్ర వారం ప్రశాంతంగా నిర్వహించారు. ఐదేళ్లకొ కసారి నిర్వహించే ఈ ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీ సులు పటిష్టమైన ఏర్పాట్లు చేసారు. ఆగడాలలం కలోని శ్రీవిజయదేవీ వీరాంజనేయ మహిళా మత్స్యకార సంఘం, చెట్టున్నపాడులోని శ్రీలక్ష్మీ గణపతి మహిళా మత్స్యకార సంఘాలకు ఎన్ని కలు నిర్వహించారు. సంఘంలోని సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కోరం కావడం తో ఎన్నికలను నిర్వహించారు. మత్స్యకార సం ఘంలో 9 డైరెక్టర్ల పదవులకు ఒకొక్క నామినేషన్ వేసారు. దీనితో ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఆగడాలలంకలోని మహిళా మత్స్యకార సంఘం ఎన్నికను ఎన్నికల అధికారి, కైకలూరు ఎఫ్‌డీవో భవిత ఆధ్వర్యంలో జరిగింది. అధ్యక్షురాలిగా బెజవాడ జయభారతి, ఉపాధ్యక్షురాలిగా జల్లూరి గాయత్రి, కార్యదర్శి బాగాతి లక్ష్మీదుర్గతో పాటు మరో ఆరుగురు డైరెక్టర్లను సభ్యులు ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. వారికి అధికారులు ధ్రువీకరణ పత్రం అందించారు. చెట్టున్నపా డులో ఎన్నికల అధికారి, బాదంపూడి ఎఫ్‌డీవో భార్గవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. అధ్యక్షురాలిగా ఘంట సాల లావణ్య పుష్ప, కార్యదర్శి మంగర బేబితో పాటు ఏడుగురు డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. వారికి ధ్రువీకరణ పత్రాలను అందిం చారు. అనంతరం ఎన్నికల ప్రక్రియ తర్వాత మత్స్యకార సంఘం కార్యకలాపాలు, సంఘం లావాదేవీలు, వాటి నిర్వహణ తదితర అంశా లపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో హెచ్‌సీ ఎస్.శ్రీనివాస్, రైతు సేవా కేం ద్రం ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



నూతన అధ్యక్షురాలు జయభారతి, సభ్యులకు ధ్రువీకరణ పత్రం అందిస్తున్న ఎఫ్‌డీవో భవిత

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పెదపాడు: కీటకాల్లో దోమలు చాలా ప్రమాదక రమని వాటి నిర్మూలన పరిసరాల పరిశుభ్రతతో సాధ్యపడుతుందని ఏలూరు జిల్లా మలేరియా అధికారి పీఎస్‌ప్రసాద్ సూచించారు. స్థానిక పెదపాడు మండలంలోని పాతపెదపాడులో ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రజలకు వ్యాధులు వ్యాప్తి చెందకుడా తీసుకోవా ల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఇంటిం టా ఫీవర్ సర్వే లార్వా సర్వే నిర్వహించారు. ఈకార్యక్రమంలో పెదపాడు ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టరు నైమిశా అసిస్టెంట్ మలేరియా అధికారి జే గోవిందరావు, హెల్త్ సూపర్‌వైజర్ నాగ మల్లేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్లు, ఆరోగ్యకార్యకర్త వరలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.